andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.3 కనిష్ఠం 25.7

నిర్మల్ జిల్లా వార్తలు

8

మంగళవారం 1 అక్టోబరు 2024



ఇక విద్యా విజ్ఞాన విహార యాత్రలు



కడెం ప్రాజెక్టులో బోటింగ్ దృశ్యం (ఫైల్)

- తెలంగాణ దర్శిని పేరిట పర్యాటక ప్రాంతాల సందర్శన
- స్థానిక పర్యాటక ప్రాంతాలకు ప్రాధాన్యత
- ఖర్చు భరించనున్న సర్కారు
- ఇక అధికారిక ఎక్స్‌కర్షన్‌లు
- స్థానిక యువతకు పెరగనున్న ఉపాధి అవకాశాలు

నిర్మల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో చాలా ఏళ్ల క్రితం నిలిచిపోయిన విద్యార్థుల విద్యా వైజ్ఞానిక విహారయాత్రలు పునః ప్రారంభిస్తున్నారు. స్థానికంగా ఉన్న పర్యాటక, సాంస్కృతిక చారిత్రక ప్రాంతాలపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం తెలంగాణ దర్శిని పేరిట ఓ కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో నిలిపివేయబడ్డ ఎక్స్‌కర్షన్‌లు మళ్లీ తెరపైకి రాబోతున్నాయి. గతంలో జరిగిన పలు సంఘటనల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో అధికారికంగా ఎక్స్‌కర్షన్‌లను నిలిపివేశారు. అయినప్పటికీ కొన్ని పాఠశాలలు అనుమతి లేకుండానే విద్యార్థులను ఎక్స్‌కర్షన్‌ల పేరిట వివిధ పర్యాటక ప్రాంతాలకు తీసుకువెళుతుండడం, దీనిపై వివాదాలు తలెత్తుతుండడం కొనసాగుతోంది. అయితే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక పర్యాటక రంగంపైనే కాకుండా తమకు సమీప జిల్లాల్లో ఉన్న పర్యాటక స్థలాలపై కనీసస్థాయిలో అవగాహన లేకపోతుండడం, వారికి మానసిక ఉల్లాసాన్నిచ్చే కార్యక్రమాలు చేపట్టకపోతుండడాన్ని ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. విద్యార్థులకు చారిత్రక పర్యాటక స్థలాలపైనే కాకుండా ఆయా ప్రాంతాల్లోని ప్రసిద్ధి గాంచిన వాటిపై అవగాహన పెంచేందు కోసం తెలంగాణ దర్శిని కార్యక్రమం తోడ్పడబోతోందని అంటున్నారు. ముఖ్యంగా సెలవు దినాల్లోనే ఆయా పాఠశాలలు తరగతుల వారిగా విద్యార్థులను తెలంగాణ దర్శిని పేరిట ఎక్స్‌కర్షన్‌లకు తీసుకువెళ్లనున్నాయి. అయితే గతంలో ఈ ఎక్స్‌కర్షన్‌ల ఖర్చును విద్యార్థులే భరించేవారు. ఈ సారి మాత్రం తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా ఖర్చును ప్రభుత్వమే భరించనుంది.

లోకల్ టూరిస్టు ప్లేస్‌లకు మహర్దశ

తెలంగాణ దర్శిని కార్యక్రమంతో లోకల్ టూరిస్టు ప్లేస్‌లకు మరింత ఆదరణ పెరగబోతోంది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అనేక పర్యాటక ప్రదేశాలకు స్టూడెంట్ టూరిస్టుల సంఖ్య పెరగబోతోంది. ముఖ్యంగా కుంటాల జలపాతం, పొచ్చెర జలపాతంతో పాటు కవ్వాల్ అభయారణ్యం, కడెం ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అలాగే బాసర సరస్వతీ దేవాలయం, నిర్మల్ కొయ్య బొమ్మల కేంద్రం లాంటి ప్రదేశాలకు ఇక టూరిస్టుల తాకిడి పెరగనుంది. దీంతో పాటు నిర్మల్ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న గండి రామన్న అర్బన్ పార్క్, ఇక్కడి సాయిబాబాబా ఆలయం, అలాగే పురాతన కదిలి పాపహరేశ్వరస్వామి ఆలయం, బూరుగుపెల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయం, కాల్వ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, గాజులపేట్‌లోని చారిత్రక చర్చి లాంటి ప్రదేశాలను సైతం విద్యార్థులు సందర్శించే అవకాశాలు ఏర్పడనున్నాయి. వీటితో పాటు జిల్లా కేంద్రంలోని చారిత్రక బత్తీస్‌ఘడ్, శ్యాంఘడ్ కోటలను సైతం విద్యార్థులు సందర్శించేందుకు అనుకూలత ఏర్పడనుంది. అలాగే పొరుగు జిల్లాలోని ఆలీసాగర్, బొటానికల్ గార్డెన్, కందకుర్తి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం లాంటి ప్రదేశాలను సైతం విద్యార్థులు సందర్శించనున్నారు.

స్థానికంగా పెరగనున్న ఉపాధి అవకాశాలు...

తెలంగాణ దర్శిని పేరిట ప్రభుత్వం ప్రారంభించబోతున్న కార్యక్రమంతో స్థానికంగా ఉన్న చారిత్రక పర్యాటక ప్రదేశాలకు ప్రత్యేక గుర్తింపు లభించబోతోంది. దీంతో విద్యార్థులే కాకుండా ఇతర పర్యాటకులు సైతం ఈ ప్రాంతాలను సందర్శించే అవకాశం ఏర్పడనుంది. సందర్శకుల సంఖ్య పెరగనుండడంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులే ఎక్కువ సంఖ్యలో ఈ ప్రదేశాలను సందర్శించే ఉండడంతో ఆయా ప్రదేశాల్లో హోటళ్లు, ఇతర వ్యాపారాలు విస్తరించే అవకాశం ఉందంటున్నారు. అలాగే పర్యాటక శాఖ లోకల్ గైడ్‌లను కూడా నియమించే అవకాశం ఉందని దీంతో స్థానిక యువతకు ఉపాధి కూడా పెరగనుందని అంటున్నారు.



శ్యాంఘడ్, బత్తీస్‌ఘడ్ కోటలు (ఫైల్)



బాసర సరస్వతీ అమ్మవారి ఆలయం ఇదే (ఫైల్)

తిరుపతిలో హథీరాం

మందిర నిర్మాణానికి చంద్రబాబు హామీ



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 30 : తిరుపతిలో హథీరాం బాబాజీ మందిర నిర్మాణం ఏర్పాటుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయకుడు హామీ ఇచ్చినట్లు రాష్ట్ర హథీరాం బాబాజీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు తుకారాం రాథోడ్ తెలిపారు. ఆదివారం మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి విజయవాడలో చంద్రబాబు నాయకుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలను కలిసినట్లు తెలిపారు. సీఎంకు మందిర నిర్మాణంతో పాటు మేనేజ్మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ జాదవ్ రాజేష్‌బాబు, శివ నాయక్, కృష్ణానాయక్, రాజేందర్ రాథోడ్ సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

బాసరలో ఉత్సవాలకు

రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం



బాసర దసరా ఉత్సవాలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు ఆహ్వాన పత్రాన్ని అందిస్తున్న ఆలయ ఈవో విజయరామారావు

బాసర, సెప్టెంబరు, 30 : బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో ఈ నెల మూడవ తేదీ నుంచి జరిగే దసరా నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకిషర్మిలను ఆహ్వానించారు. సోమవారం ఆలయ ఈవో విజయరామరావు, స్థానాచార్యులు ప్రవీణ్‌పాటక్ ఇద్దరు జిల్లా ఉన్నతాధికారులను వారి కార్యాలయంలో కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. తొమ్మిది రోజుల్లో వేడుకల్లో సమయం తీసుకొని అమ్మవారి ఉత్సవాల పూజలకు హాజరుకావాలని కోరారు.

ఎస్పీకి ..

నిర్మల్ కల్చరల్ : బాసర సరస్వతి అమ్మవారి శారదీయ శరన్నవ రాత్రులకు హాజరు కావాలని కోరుతూ ఆలయ వేద పండితులు సోమవారం ఎస్పీ జానకి షర్మిలకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు 342

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 30 : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం డీఎస్సీ ఫలితాలు ప్రకటించడంతో మంగళవారం నుండి కౌన్సిలింగ్ నిర్వహణకు నిర్మల్ జిల్లాలో విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో మొత్తం అన్ని కేటగిరీలు కలిపి 342 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 70 స్కూల్ అసిస్టెంట్లు, 22 ప్రత్యేక, 4 లాంగ్వేజ్ పండిట్, 4 పీఈటీ, 236 ఎస్‌జీటీ పోస్టులు కాగా, స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్లు, 23 ఎస్‌జీటీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. స్థానిక థామస్ స్కూల్‌లో కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు.

నేటి నుంచి

డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన : డీఈవో

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 30 : డీఎస్సీ 2024 అభ్యర్థులకు మంగళవారం నుండి 5 వరకు కలెక్టర్ ఆదేశానుసారం సర్టిఫికెట్ల పరిశీలన చేయనున్నట్లు డీఈవో రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కొండాపూర్‌లోని సెయింట్ థామస్ పాఠశాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు వెరిఫికేషన్ నిర్వహిస్తారన్నారు. అన్ని కేటగిరీలలో 1:3 పద్ధతిన 342 ఖాళీలకు ధృవపత్రాల వెరిఫికేషన్ ఉంటుందన్నారు. ఇందు కోసం 10 పరిశీలన బృందాలతో పాటు ఎంఈవోలు, సీనియర్ ప్రధానోపాధ్యాయులను నియమించామన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 1:3 రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు సందేశాలు అందుతాయన్నారు. అభ్యర్థుల జాబితా డీఈవో నిర్మల్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామన్నారు. వాటి ప్రకారం ధృవ పత్రాల పరిశీలనకు అభ్యర్థులు హాజరుకావాలన్నారు. అభ్యర్థులు ఒరిజినల్స్‌తో పాటు 2 జతల జిరాక్స్ కాపీలు అందజేయాలని సూచించారు. డీఎస్సీ, టెట్ ఫలితాల జాబితా ఆన్‌లైన్‌లో అప్లై చేసిన దరఖాస్తు ఫారం జతయేయాల్సి ఉంటుందన్నారు. కుల ధ్రువీకరణ, ప్రిఫరెన్సియల్ కేటగిరీ, స్పోర్ట్స్, మాజీ సైనిక ఉద్యోగి తదితర పత్రాలు ధ్రువీకరించుకోవాలన్నారు.

ఎంఈవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఎంఈవోను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముథోల్, సెప్టెంబరు 30 : మండల కేంద్రమైన ముథోల్‌లోని మండల విద్యావనరుల కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఈవో జి. రమణారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి రావుల గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు కిషన్ పటేల్, గోపిడి ప్రేమ్‌నాథ్‌రెడ్డి, ఎంఏ అజీజ్, తంగి కిషన్, దిగం బర్, ఎస్ఏ నజీం హైమద్, పోతారెడ్డి, నాగేష్, హన్మండ్లు, తది తరులున్నారు.

అందరి కృషితో పట్టణ అభివృద్ధి

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 30 : నిర్మల్ పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులందరం కలిసికట్టుగా కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. సోమవారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ... నిర్మల్‌కు మంజూరైన పలు అభివృద్ధి పనుల నిధులు రూ. 80 కోట్లు తాత్కాలికంగా నిలిచిపోయాయని వాటి విడుదలకు కృషి చేస్తామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కలిసి నిధుల విడుదల విషయం చర్చించినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు సమాచారాన్ని విశ్వసించవద్దని కోరారు. కమిషనర్ సీవీఎన్ రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

● కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



కలెక్టరేట్‌లో సమావేశానికి హాజరైన అధికారులు

నిర్మల్ అర్బన్, సెప్టెంబరు 30 : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావే మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూసమస్యలు, రెండు పడక గదుల ఇళ్ల వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అలాగే సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరచాలని ఆదేశించారు. దరఖాస్తు దారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అక్టోబరు 2వ తేదీ గాంధీజయంతి సందర్భంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ముగింపు వేడుకల్లో గ్రామ, మండల స్థాయిలో అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు తొలగించాలని కలెక్టర్ వినతి

కుభీర్, సెప్టెంబరు 30 : మండల కేంద్రం కుభీర్‌లోని అక్రమ కట్టడాలను తొలగించాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని మైసమ్మ చెరువు కట్ట ఆక్రమణకు గురైందని, దానికి ఆనుకొని ఉన్న మురికి కాలువపై అక్రమంగా రేకుల షెడ్డు నిర్మించుకున్నారని, దీని వలన వర్షాకాలంలో చెరువులో నీరు బయటకు వచ్చి మురికి కాలువల నుండి బయటకు వెళ్లి ఇండ్లలలోకి, ఆసుపత్రికలోకి, ఆలయంలోకి చేరుతుందని, వెంటనే తొలగించాలని కోరారు. వినతి అందించిన వారిలో గ్రామస్తులు బోయిడి విఠల్, పుప్పాల సుభాష్, సాప పండరి, వసంత్, కే. పోతన్న, వీ. గంగాధర్, రావుల శ్యామ్, బొప్ప మోనాజీ, కురుమ పోతన్న, సాయిప్రసాద్, దత్తాత్రి, జీవన్‌పటేల్, టీ. లక్ష్మణ్, గుండ్ల దత్తాత్రి, తదితరులున్నారు. 17 ఎస్ఎం 30

బతుకమ్మ ఆటలో పాల్గొన్న కలెక్టర్

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 30 : జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని బతుకమ్మ ఆడారు. మహిళలను ఉత్తేజపరిచారు. డీఆర్డీవో విజయలక్ష్మి, స్వయం శక్తి సంఘాలు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. మహిళలకు కలెక్టర్ ముందస్తు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు.



బతుకమ్మ ఆడుతున్న కలెక్టర్

తిరుమల తిరుపతి లడ్డు వివాదంపై

సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలి : వీహెచ్‌పీ

● విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన



ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తున్న దృశ్యం

నిర్మల్ టౌన్, సెప్టెంబరు 30 : తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు విషయంలో జరిగిన అపవిత్రతపై నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... లడ్డు వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తయారీలో జరిగిన తప్పులపై రోజువారి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. దేవాలయాల్లో తిష్ట వేసిన అన్యమత ఉద్యోగులను వెంటనే తొలగించాలని, అన్యాక్రాంతమైన దేవాలయాల భూములను తిరిగి స్వాధీనం చేసుకుని దేవాదాయ శాఖను రద్దు చేయాలని, హిందూ దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం తొలగించి దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దు చేయాలని, పూజ్య పీఠాధిపతులు స్వామీజీలు ధార్మిక సామాజిక పెద్దల నేతృత్వంలో ధార్మిక పరిషత్ ఏర్పాటు చేసి దేవాలయాల నిర్వహణ భక్తులకు అప్పగించాలన్నారు. దేవాలయాల్లో ఉపయోగిస్తున్న పూజ, ప్రసాద సామాగ్రిపై తెలంగాణ ప్రభుత్వం ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించి, దేవాదాయాల పరిసరాలలోని వాణిజ్య సముదాయంలో హిందువులు మాత్రమే ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ చాలక్ నూకల విజయ్ కుమార్, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి, దేవరకోట దేవస్థానం మాజీ చైర్మన్ ఆమెడ శ్రీధర్, టీడీపీ జిల్లా అధ్యక్షులు రమేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల రాజేశ్వర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ కొండాజీ శ్రావణ్, బజరంగ్ జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్, మాజీ కౌన్సిలర్ ఆడెపు లలిత సుధాకర్, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత మాతృశక్తి సహ సంయోజక్ ఎస్. శ్రీవాణి, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 30 : నిర్మల్ జిల్లాలో ఈ నెల 1 మంగళవారం నుంచి 30 వరకు 31 పోలీసుయాక్ట్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీస్ శాఖ ముందస్తు అనుమతి లేనిదే ఎలాంటి సమావేశాలు, బహిరంగ సభల్యు, ర్యాలీలు నిర్వహించరాదని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించినా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

సంక్షిప్త సమాచారం

సిర్గాపూర్ చెరువులో గుర్తు తెలియని మృత దేహం లభ్యం



దిలావర్‌పూర్, సెప్టెంబరు 30 : మండలంలోని జాతీయ రహదారి పక్కనున్న సిర్గాపూర్ చెరువులో సోమవారం సాయంత్రం గుర్తు తెలియని యువకుడి మృత దేహం లభ్యమైంది. ఏఎస్సై భీమ్ రావు తెలిపిన వివరాల ప్రకారం... 61వ జాతీయ రహదారి పక్కన సిర్గాపూర్ చెరువులో మృతదేహం తేలి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే చేరుకున్న పోలీసులు చెరువులో నుంచి మృత దేహాన్ని బయటకు తీయించారు. స్థానికంగా ఉన్న యాచకులకు చెందిన యువకుడి మృతదేహమై ఉంటుందని భావించిన పోలీసులు వారిని పిలిపించి విచారించారు. ఆ మృత దేహం తమవారిది కాదని యాచకులు చెప్పడంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై భీమ్‌రావు తెలిపారు. కాగా మృతుడి వయస్సు సుమారు 30 - 40 సంవత్సరాలు ఉండవచ్చని ఏఎస్సై తెలిపారు. బ్లూ కలర్ బ్లాక్ చెక్స్, బ్లాక్ ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. మృత దేహం ఉబ్బిపోయి కుళ్లిపోయి ఉందన్నారు.

ఖానాపూర్ మున్సిపాలిటీలో

మళ్లీ రాజీ 'డ్రామా'

ఖానాపూర్, సెప్టెంబరు 30 : గత ఏడాది క్రితం వరకు అవిశ్వాసం చుట్టూ తిరిగిన ఖానాపూర్ మున్సిపల్ వ్యవహారం గత కొద్దిరోజులుగా రాజీడ్రామాలతో రక్తి కడుతోంది. తాజాగా ఖానాపూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తున్న కావలి సంతోష్ వ్యక్తిగత కారణాలతో తన వైస్ చైర్మన్ పదవికి రేపు రాజీనామా చేస్తానంటూ ఆదివారం రాత్రి సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్టు పెను దుమారం రేపింది. సోమవారం ఉదయం నుండే అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు వైస్ చైర్మన్ సంతోష్‌ను బుజ్జగించినట్లు ప్రచారం జరిగింది. దీంతో బెట్టువీడిన సంతోష్ చివరికి తన రాజీనామా ఆలోచనను ఉపసంహరించుకున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని సోమవారం మధ్యాహ్నం మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అదే సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

మాజీ సర్పంచ్.. బడి పంతులయ్యాడు

దిలావర్‌పూర్, సెప్టెంబరు 30 : మధ్యలో చదువు మానేసి రాజకీయాల్లోకి వచ్చి ఐదేళ్లు దిలావర్‌పూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా సేవలందించిన నంద అనిల్ సోమవారం విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో నిర్మల్ జిల్లా 7వ ర్యాంక్ సాధించాడు. నంద అనిల్‌ది మధ్యతరగతి కుటుంబం. చదువుల్లో ప్రతిభ ఉన్నా చదివించలేని పరిస్థితి తల్లిదండ్రులది. అయితే అనిల్ నిరాశ చెందలేదు. గేదెలను మేపుతూనే చదువు కొనసాగించాడు. యువత ఒత్తిడితో రాజకీయాల్లోకి వచ్చాడు. దిలావర్‌పూర్ సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీతో గెలుపొంది గ్రామస్తులకు సేవలందించాడు. అప్పట్లో సర్పంచుల్లో అతి పిన్న వయసుకుడు అనిలే... ఆ తరువాత 2019లో తిరిగి సర్పంచ్‌గా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. తిరిగి చదువుపై దృష్టి పెట్టి డీఎస్సీ రాసి సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లాలో 7వ ర్యాంక్ సాధించాడు.

DEVARA THANDAVAM



MASS JATHARA



వ్యభిచార గృహంపై దాడి : ఆరుగురి అరెస్టు

మావల, సెప్టెంబరు 30 : పట్టణంలోని రాంనగర్ కాలనీలో వ్యభిచారం సాగుతున్న గృహంపై మావల పోలీసులు సోమవారం దాడులు చేశారు. కొంత కాలంగా రమేష్ తన కుటుంబీకులతో కలిసి ఓ ఇంటిని అద్దెకు తీసుకుని వ్యభిచారాన్ని నిర్వహిస్తున్నాడు. వీరికి ఓ మహిళ మధ్యవర్తిత్వంతో వ్యభిచార దందా కొనసాగుతుంది. విశ్వసనీయ సమాచారం మేరకు మావల ఎస్సై విష్ణువర్ధన్ పోలీసు సిబ్బందితో కలిసి నిర్వాహకులు రమేష్ దంపతులతో పాటు మధ్యవర్తి మరో ముగ్గురు విటులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

అక్టోబర్ 3న బ్రహ్మాండమైన విడుదల



BLOCKBUSTER HIT నేడే చూడండి



ఈనెల 3న బ్రహ్మాండమైన విడుదల



అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



'పదవీ విరమణ ఉద్యోగానికి మాత్రమే'

బజార్‌హత్నూర్, సెప్టెంబరు, 30: పదవీ విరమణ అనేది తన ఉద్యోగానికి మాత్రమేనని చదువు నేర్పించడానికి మాత్రం కాదని పదవి విరమణ చేసిన కొడిమెల గంగయ్య టీచర్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో జీవశాస్త్రం (బయాలజీ) విభాగంలో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడి పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఎల్లవేళలా తాను కృషి చేస్తానని ఆలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థులు, సహచరులు, తదితరులు పాల్గొన్నారు.

'సెక్రెటరీలు సమయపాలన పాటించాలి'

తలమడుగు, సెప్టెంబరు 30: మండలంలో విధులు నిర్వహించే పంచాయతీ సెక్రెటరీలు సమయపాలన పాటించాలని ఎంపీవో చిలుకూరి సుధీర్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ సెక్రెటరీ అందుబాటులో ఉండి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఇందులో పంచాయతీ సెక్రెటరీ విజయ్‌కుమార్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

తలమడుగు, సెప్టెంబరు 30: బతుకమ్మ పండుగ సంబరాలను సోమవారం మండలంలోని రుయ్యాడి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడు భరత్ మాట్లాడుతూ ఈనెల 2 నుంచి ప్రారంభం కానున్న బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఇందులో మాజీ సర్పంచ్ పోతారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రాములు, ఉపాధ్యాయులు ప్రాఫుల్ కవి, సంగీత, స్వరూప, నాగేశ్వర్, తులసీదాస్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు

నేరడిగొండ: మండలంలోని బుగ్గారాం గ్రామంలో సోమవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను పాఠశాల విద్యార్థినులు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మ చుట్టూ బొడ్డెమ్మలు వేశారు. చిన్నారులు పాటలపైన నృత్యాలు చేస్తూ గ్రామంలో బతుకమ్మను ఊరేగించారు. ఆనంతరం గ్రామ సమీపంలో గల వాగులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఇందులో ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు వెంకటరమణ, మయురి, నీలావతి, తదితరులు ఉన్నారు.



రుయ్యాడిలో బతుకమ్మ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



బుగ్గారాంలో బతుకమ్మలతో పాఠశాల విద్యార్థినులు

రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

● ఇంద్రవెల్లిలో అమరవీరుల స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి ● రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్

ఇంద్రవెల్లి, సెప్టెంబరు 30: రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఏమైయికుంట గ్రామంలోని రైతు ఉత్పాదక సంఘం జిన్నింగ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రైతు ఉత్పాదక సంఘం సభ్యులతో పాటు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌తో కలిసి మాట్లాడారు. సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తమవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు ఉత్పాదక సంఘం చైర్మన్ పెందోర్ భగవంత్‌రావు, ప్రధానకార్యదర్శి మెస్రం జంగుబాపు, సీఈవో కమలాకర్, సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

● నాగోబా దర్శించుకున్న ట్రైకర్ చైర్మన్

ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ నాగోబాను సోమవారం తెలంగాణ రాష్ట్ర ట్రైకర్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ దర్శించుకున్నారు. సోమవారం మండలంలోని కేస్లాపూర్ గ్రామాన్ని ఎమ్మెల్యే బొజ్జుతో కలిసి సందర్శించి ఆలయంలో నాగోబా దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు.

● ఆదివాసీ గిరిజన అమరవీరులకు ఘన నివాళి

ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ సోమవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి ఆదివాసీ గిరిజన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల స్థూప అభివృద్ధి కోసం రూ.కోటి మంజూరు చేసిందన్నారు. అలాగే కేస్లాపూర్ నాగోబా ఆలయ అభివృద్ధికి సైతం కోటి రూపాయలు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, నాయకులు ఎండి మసూద్, సోమోరే నాగోరావు, సోన్‌కాంబ్లే జితేందర్, పవార్ దుదరాం, రాథోడ్, పరశురాం, కనక తులసీరామ్, తదితరులు పాల్గొన్నారు.



నాగోబాకు పూజలు చేస్తున్న తేజావత్ బెల్లయ్య నాయక్



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు



ఆయా గ్రామాల నుంచి తరలి వచ్చిన ప్రజలు

సామాజిక తనిఖీలో బయటపడ్డ అక్రమాలు

● ఆగ్రహం వ్యక్తం చేసిన డీఆర్‌డీవో

బోథ్, సెప్టెంబరు 30: మండలంలో 2022 నుంచి 2024 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ పూర్తయింది. దీంతో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్‌డీవో కుటుంబరావు, ఏపీడీ కృష్ణారావుతో పాటు గతంలో పని చేసిన ఎంపీడీవో రమేష్, ప్రస్తుత ఎంపీడీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జగదేరావులు పాల్గొన్నారు. గ్రామాల వారీగా సేకరించిన వివరాలను సామాజిక తనిఖీల్లో వారు వివరించారు. అయితే ఈసందర్భంగా ఘన్‌పూర్ ఫర్ డిక్కీ గ్రామాలతో పాటు 33 గ్రామాల రికార్డులను పరిశీలించారు. మండలంలోని గన్‌పూర్ గ్రామంలో జరిగిన పనులలో అక్రమాలు జరిగాయని నిర్ధారించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో సైతం అక్రమాలు జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. అంతేకాకుండా మస్టర్లపైన ఏఈపవో సంతకం లేకుండానే ఆన్‌లైన్ కావడం పట్ల అడిషనల్ డీఆర్‌డీవో ఆగ్రహం వ్యక్తపరిచారు. ధన్నూర్ గ్రామంలో లోకేషన్ లేకుండానే ఇష్టానుసారంగా పనులు చేపట్టడం పట్ల సిబ్బంది తీరు తప్పుపట్టారు. నాగపూర్ పార్డీ(కె) గ్రామాలలో చేపట్టిన పనులలో జరిగిన అక్రమాలపై సంబంధిత రికవరీ చేయాలని పేర్కొనడం జరిగింది. ఇక పార్డీ (బి) గ్రామంలో హోం గార్డు ఉపాధిహామీపనులు చేసినట్లు బయటపడింది. అంతేగాక మరణించిన వ్యక్తి పని చేసినట్లుగా చూపించారు. అనేక గ్రామాల్లో నాటిన మొక్కలు సామాజిక తనిఖీలు బయల్పడ్డ లెక్కలకు పొంతన లేకుండా పోయింది. నర్సరీ బిల్లులకు ఓచర్లు లేకపోవడం పట్ల అసహనం వ్యక్తపరిచారు. ఐకేపీలో పని చేస్తున్న ఓ అటెండర్ పొచ్చెరా గ్రామంలో పని చేసినట్లు అధి కార దృష్టికి రావడంతో ఆయనను మందలించారు. అనేక గ్రామాల్లో ఆదివారం రోజు పనులు చేపట్టినట్లు చూపించారు. దీంతో ఏపీడీ ద్వారా విచారణ జరిపిస్తామని అధికారులు పేర్కొన్నారు.

అలాగే, చింతల బోరి గ్రామంలో పని చేసిన మేట్ ఉపాధిహామీ సిబ్బందితో కలిసి లక్షల్లో పక్కదోవ పట్టించారని గుర్తించిన అధికారులు మెట్టును తొలగించడంతో పాటు ఆయనకు భవిష్యత్తులో ఉపాధిహామీ పని కల్పించవద్దని సూచించారు. అవసరమైతే ఆ గ్రామంలో పనులను నిలిపివేయాలని అధికారులు పేర్కొన్నారు. ఏది ఏమైనా ఉపాధిహామీ పనుల్లో అక్కడక్కడ అక్రమాలు చోటు చేసుకోవడం పట్ల అధికారులు విస్మయం వ్యక్తపరిచారు. తుది నివేదిక మంగళవారం వెలుబడుతుందని ఆ తరువాత ఎవరిపై వేటు వేసేది బయట పడనుందని అంటున్నారు. కాగా గతంలో అక్రమాలకు పాల్పడ్డ టీఏ రాజకీయ అండతో తిరిగి ఇక్కడ ఉద్యోగం సంపాదించాడు. అయితే ఈసారి సైతం భారీ అక్రమాలకు పాల్పడటంతో అక్రమాలకు తెరలేపడంతో అధికారులు ఆయనపై వేటు వేసే ఆస్కారం ఉందని అంటున్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 30: జిల్లాకేంద్రంలోని రణదివ్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షిషా హాజరై వసుధ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రూ.90వేల ఆర్థిక సహాయంతో 300 స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యాబోధన చాలా బాగుందుని, ఇదే స్ఫూర్తితో మంచి బోధన అందించి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రణీత, ప్రధానోపాధ్యాయులు భూషణ్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బండారి దేవన్న, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

'సుదీర్ఘ కాలం సేవలు అభినందనీయం'

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 30: సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థకు సేవలందించి ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగడానికి అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్కరి కృషిని ఎస్పీ గౌస్ ఆలం అభినందించారు. పదవి విరమణ పొందిన ఎస్సై ఎం.ఊశన్న, ఎస్సై ఎస్‌డీ ఖాజా గౌస్ మొయినొద్దీన్, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి.యువరాజ్, హెడ్ కానిస్టేబుల్ పి.లింగన్నలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో వారు అందించిన సేవలను కొనియాడారు.

'జొన్నల కొనుగోలుపై విచారణ జరపండి'

బోథ్, సెప్టెంబరు 30: మండల కేంద్రంలోని సహకార సంఘంలో సోమవారం చైర్మన్ కదం ప్రశాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశానికి సహకార బ్యాంకు మేనేజర్ శైలజతో పాటు సీఈవో గోలి స్వామి డైరెక్టర్లు పాల్గొన్నారు. సహకార సంఘం తీరు పట్ల రైతు రాజేశ్వర్‌రెడ్డితో పాటు డైరెక్టర్లు జి.రాజు యాదవ్, ఎల్.పోశెట్టి, నారాయణలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో బోథ్ మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు సందర్భంగా మార్కెట్ అధికారులతో పాటు తహసీల్దార్ సమక్షంలో అక్రమంగా తీసుకువచ్చిన జొన్న పంట 200 క్వింటాళ్లు సీజ్ చేశారని, అయితే కొనుగోలు పూర్తయిన తరువాత ఇక్కడి నుంచి ఆదిలాబాద్‌కు ఏవిధంగా తరలించారని రైతులు డైరెక్టర్లను నిలదీశారు. జొన్న పంట తహసీల్దార్ సమక్షంలో సీజ్ చేసి.. తర్వాత ఇక్కడి నుంచి ఏవిధంగా చూపించారని సీఈవో స్వామిని ప్రశ్నించారు. అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ పంటను పంపించాలని మార్క్‌ఫెడ్ డీఎం ఆదేశించడంతో పంపించామని ఆయన పేర్కొన్నారు. కాగా, తహసీల్దార్ సమక్షంలో సీజ్ చేసిన జొన్నలను తీసుకువెళ్లడానికి మార్కెట్ డైరెక్టర్‌కు ఎలాంటి అధికారాలు లేవని దీనిపై విచారణ చేపట్టాలని డైరెక్టర్లు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగువిధంగా చర్యలు తీసుకునేలా విచారణ జరిపిస్తామని డైరెక్టర్ రాజు యాదవ్ పేర్కొన్నారు. రైతులకు సంబంధించిన ఎంత డబ్బు షేర్స్ రూపంలో ఉందని, ఆ డబ్బుకు వడ్డీ ఎంత ఉందని ఆ వివరాలను తెలపాలని సహకార బ్యాంకు మేనేజర్‌ను కోరారు. స్పందించిన మేనేజర్ డిపాజిట్ల వివరాలను షేర్ వివరాలను సభ్యులకు తెలిపారు. అలాగే సోనాలలో సహకార బ్యాంకు ముందు ఉన్న దుకాణాలను తక్షణమే తొలగించాలని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకోవాలని సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో కనుగుట్ట, కౌటా(బి) తదితర గ్రామాల డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

హైడ్రా బాధితులకు అండగా ఉంటాం : జోగు

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 30: ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెరువు పరిసరాల నిరుపేదల ఇండ్ల మీదికి వస్తే బుల్డోజర్లను అడ్డుకుంటామని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. ఇటీవల అధికారుల బృందం సర్వే చేసి వెళ్లడంతో తీవ్ర భయాందోళనకు గురవుతున్న ఖానాపూర్ చెరువు పరిసరాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఖానాపూర్, కొలిపుర, తిర్పెల్లి, అంబేద్కర్ నగర్ తదితర కాలనీల్లో శ్రేణులతో కలిసి పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. నిరుపేదల ఇళ్లను కూల్చే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని, పేదలకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తే వారికి న్యాయం జరిగేంత వరకు అండగా నిలిచి.. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతామని అన్నారు. పేదల ఇళ్లను కూల్చే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని, ఎంతటివారినైనా అడ్డుకుని అండగా ఉంటామని భరోసా కల్పించారు. సర్వే చేసిన నాటి నుంచ తాము మానసికంగా ఎంతటి క్షోభను అనుభవిస్తున్నామో స్థానికులు మాజీ మంత్రికి వివరిస్తూ బాధపడ్డారు. బాధితుకు అండగానిలుస్తామని మాజీ మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధ్యక్షులు రోకండ్ల రమేష్, పట్టణాధ్యక్షుడు అలాల్ అజయ్, సాజిదొద్దీన్, పండ్ల శీను, స్వరూప రాణి, విజ్జగిరి నారాయణ, పవన్ నాయక్, ధర్మపాల్ పాల్గొన్నారు.

ఖానాపూర్ అడవుల్లో పెద్దపులి సంచారం ?

ఖానాపూర్, సెప్టెంబరు 30 : ఖానాపూర్ అడవుల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. ఈ పెద్దపులి ప్రస్తుతం సుర్జాపూర్, నల్దుర్తి అడవుల్లో తిరుగుతుందంటున్నారు. ఈ నెల 28వ తేదీన సుర్జాపూర్ గ్రామానికి చెందిన కొంపల్లి రవీందర్ అనే వ్యక్తి సుర్జాపూర్ నుంచి నల్దుర్తి వెళ్తున్న క్రమంలో ఓ వాగు సమీపంలో రోడ్డుకు అడ్డంగా పెద్దపులి నిలబడి ఉన్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సుర్జాపూర్, నల్దుర్తి, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని ఇటు ఖానాపూర్ రేంజ్ అధికారులతో పాటు అటు దిమ్మదుర్తి రేంజ్ అధికారులకు సైతం సమాచారం ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఖానాపూర్ - దిమ్మదుర్తి రేంజ్‌ల పరిధిలోఘటన స్థలాన్ని పరిశీలించామని రేంజ్ అధికారి తెలిపారు. బహుశా అది చిరుతపులి లేదా తోడేలో అయ్యుండొచ్చు అని అన్నారు.

అదనపు కలెక్టర్‌కు అభినందనల వెల్లువ

● నిర్మల్ జిల్లాకు బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు స్వీకరించిన సందర్భంగా పలువురి శుభాకాంక్షలు

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 30 : నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభినందనలు వెల్లువెత్తాయి. ఉత్తమ హస్తకళల విభాగంలో కేంద్ర మంత్రి గజేందర్ సింగ్ షెకావత్ చేతుల మీదుగా సెప్టెంబరు 27న ఢిల్లీ విజ్ఞాన్‌భవన్‌లో బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తదితర యంత్రాంగం ఆయనను అభినందించింది శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు సాధనకు ప్రోత్సహించిన కలెక్టర్‌కు ఫైజాన్ అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.



అదనపు కలెక్టర్‌ను అభినందిస్తున్న అధికారగణం

పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు



తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చుతున్న టీచర్లు



పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

దిలావర్‌పూర్, సెప్టెంబరు 30 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. అక్టోబరు 2వ తేదీ నుంచి దసరా సెలవులు ఉన్న నేపథ్యంలో పలు పాఠశాలల్లో ముందుగానే బతుకమ్మ సంబరాలు చేస్తున్నారు. పిల్లలకు బతుకమ్మ పండుగ విశిష్టతను, సాంస్కృతి, సాంప్రదాయాలను వివరిస్తున్నారు. సిర్గాపూర్‌లోని ఫ్లేర్ హైస్కూల్‌లో ఉదయాన్నే ఆడపిల్లలందరూ 9 రకాల పూలను తీసుకొచ్చి బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ శోభాయాత్రలో విద్యార్థుల కోలాటం నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కుంట నరసింహ రెడ్డి, ప్రిన్సిపాల్, అకాడమిక్ ఇంచార్జి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముథోల్‌లో..

ముథోల్, సెప్టెంబరు 30 : మండల కేంద్రమైన ముథోల్‌లోని అక్షర పాఠశాలలో సోమవారం విద్యార్థులు ముందస్తు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చక్కని రంగు రంగుల ముగ్గులు వేసి తీరొక్క పువ్వులు సేకరించి బతుకమ్మను తయారు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు వేశారు. స్థానిక చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుభాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తానూర్‌లో..

తానూర్, సెప్టెంబరు 30 : మండలంలోని వాగ్దేవి పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అవినాష్, ప్రిన్సిపాల్ అరవింద్‌రెడ్డి, ఉపాధ్యాయులున్నారు.

'అక్రమ వాటర్‌ప్లాంట్‌ను నిలిపి వేయాలి'

పెంబి, సెప్టెంబరు 30 : గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న వాటర్ ప్లాంట్‌ను నిలిపి వేయాలని ఇటిక్యాల్ గ్రామస్థులు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీలక్ష్మణ్‌కు, ఎంపీవో రమాకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటిక్యాల్ గ్రామంలో గ్రామ పంచాయతీ పరిష్మన్ లేకుండా అక్రమంగా వాటర్ ప్లాంట్ నిర్మాణం చేస్తున్నారని అలాగే ప్ర భుత్వ భూమి నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్నారన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

ముథోల్, సెప్టెంబరు 30 : మండల కేంద్రమైన ముథోల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సోమవారం నిజామాబాద్ జిల్లా ప్రకృతి వ్యవసాయ నిపుణులు నాగుల చిన్నికృష్ణుడు సేంద్రియ వ్యవసాయంపై ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం అనే విషయంపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. నూతన వంగడాలు నూతన పద్ధతులు అవలంబించి ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలో తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

సోన్, సెప్టెంబరు 30 : మండలంలోని న్యూ వెల్మల్ గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాలువ పక్కన న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారు. సోమవారం ముందస్తు సమాచారం మేరకు సోన్ ఎస్సై కే. గోపి తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 9,790 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని వారిపైన కేసు నమోదు చేశారు.

కరాటేలో కుభీర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కుభీర్, సెప్టెంబరు 30 : జిల్లా కేంద్రం నిర్మల్‌లో ఆదివారం నిర్వహించిన నేషనల్ లెవెల్ కరాటే కంపీటేషన్‌లో మండల కేంద్రం కుభీర్‌లోని చాణక్య సంస్కృతి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి 15 మంది మెడల్‌లు సాధించారు. ఈ సందర్భంగా వారిని డైరెక్టర్ సతీష్, శ్రావణ్, ప్రిన్సిపల్ నరేష్‌లు అభినందించారు.

తానూర్, సెప్టెంబరు 30 : మండల కేంద్రం తానూర్‌లోని వాగ్దేవి స్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో రాణించి ప్రతిభ కనబరికి బంగారు, కాంస్య పతకాలను అందుకున్నట్లు ప్రిన్సిపాల్ అరవింద్ రెడ్డి తెలిపారు. పోటీల్లో విద్యార్థులు ఎం. తేజశ్విని, పి. చైతన్య, హెచ్ ఆరుషి, లు పతకాలను అందుకున్నారన్నారు.

నిర్మల్ జిల్లా ట్రెజరీ అధికారిగా సరోజ బాధ్యతల స్వీకరణ

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 30 : నిర్మల్ జిల్లా ట్రెజరీ అధికారిగా ఎస్. సరోజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ హైదరాబాద్‌లో ఆమె అకౌంట్స్ డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేశారు. కలెక్టర్ అభిలాష అభినవ్‌ను ఆమె మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.

హెచ్‌ఐవీ రహిత సమాజాన్ని ఆవిష్కరిద్దాం

నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి



హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

నిర్మల్ అర్బన్, సెప్టెంబరు 30 : హెచ్‌ఐవీ ఎయిడ్స్ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని హెచ్‌ఐవీ రహిత సమాజం ఆవిష్కరించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి అన్నారు. నిర్మల్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో సోమవారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ ఎయిడ్స్, సుఖవ్యాధులపై కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, రానున్న దసరా వేడుకలకు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రయాణ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వల్ల మీకు మీ తోటి వారికి ఆరోగ్యాన్ని అందించినట్లవుతుందని ఆమె సూచించారు. కార్యక్రమంలో శూర్ స్వచ్ఛంద సంస్థ పీఎం మల్లికార్జున్, ఐసీటీసీ కౌన్సిలర్లు సుదర్శన్, శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది, ఎన్‌జీవో సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసం ఉత్సవాలు




పోషణ మాసం ఉత్సవాల్లో తహసీల్దార్, ఎంపీడీవో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్

లక్ష్మణచాంద, సెప్టెంబరు 30 : మండల కేంద్రంలోని రైతువేదికలో పోషణమాసం ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ ఉత్సవాల్లో అన్నప్రాసన, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం వంటి వేడుకలను నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. పోషకాహార ప్రాధాన్యతను తెలియజెప్పారు. చిన్నారులందరికీ పోషకాహారం అందించటం వలన శారీరక, మానసిక ఎదుగుదల సక్రమంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, ఎంపీడీవో రాధారాథోడ్, వైద్యాధికారి ప్రత్యూష, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పసుపుల భాగ్యవతి, ఆయా గ్రామాల అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, సహాయకులు పాల్గొన్నారు.

రైతు హామీల సాధన దీక్షకు లక్ష్మణచాంద నాయకులు

లక్ష్మణచాంద, సెప్టెంబరు 30 : హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నిర్వహించిన రైతు హామీల సాధన దీక్షకు లక్ష్మణచాంద నాయకులు సోమవారం వెళ్లారు. ఈ దీక్ష చేస్తున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి మద్దతు తెలిపారు.



● జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ చెరువు

చెరువుల సర్వేపై.. రాజకీయ రగడ



● ఖానాపూర్ చెరువులో నిర్మించిన ఇళ్ల గోడలకు అధికారులు వేసిన మార్కింగ్



- జిల్లాకేంద్రంలోని ఖానాపూర్ చెరువులో ఎఫ్‌టీఎల్ సర్వేకు అడ్డంకులు
- పాత మార్కింగ్‌తో అభ్యంతరం లేదంటున్న స్థానికులు
- అక్రమంగా పెట్టిన కేసులను సత్వరమే ఎత్తివేయాలని డిమాండ్
- బాధితులకు అండగా నిలుస్తున్న రాజకీయ పార్టీలు
- అధికారుల చర్యలతో బాధిత కుటుంబాల్లో ఆందోళన
- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు
- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ విషయమై మరింత పట్టు బిగిస్తున్న ప్రతిపక్ష పార్టీలు

ఆదిలాబాద్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని చెరువుల ఆక్రమణలను తొలిగించేందుకు అధికారులు చేపట్టిన చర్యలతో రాజకీయ రగడ మొదలైంది. హైడ్రా తరహాలో అక్రమ నిర్మాణాలను తొలిగించేందుకు చేపట్టిన సర్వేపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత కొద్దిరోజులుగా హైదరాబాద్ పట్టణంలో హైడ్రా పేరుతో చెరువుల్లో అక్రమంగా నిర్మించిన భారీ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో జిల్లాలోనూ అలాంటి చర్యలు చేపడతారంటూ వార్తలు రావడం, గత రెండు రోజుల క్రితం ఖానాపూర్ చెరువులో అధికారుల బృందం సర్వేను నిర్వహించడంతో పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీంతో రంగంలోకి దిగిన రాజకీయ పార్టీలు ప్రభుత్వ చర్యలను తీవ్రంగా తప్పుపడుతున్నాయి. సోమవారం మాజీ మంత్రి జోగు రామన్న ఖానాపూర్ చెరువు పరిసర ప్రాంతాల్లోని కాలనీలో పర్యటించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే బాధిత కాలనీవాసులు ఎమ్మెల్యే పాయల శంకర్‌ను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బాధితులకు అండగా నిలుస్తూ.. ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచే ప్రయత్నం చేస్తున్నాయి. అంతేకాకుండా త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో ప్రతిపక్షాలు ఈ విషయంపై మరింత పట్టు బిగుస్తున్నాయి.

అడ్డగోలుగా సర్వే


ఖానాపూర్ చెరువులో అధికారులు అడ్డగోలుగా సర్వే చేపట్టారన్న విమర్శలు వస్తున్నాయి. గతంలో చేపట్టిన సర్వేకు.. ప్రస్తుతం అధికారులు చేపడుతున్న సర్వేకు ఎలాంటి పొంతన లేకుండా పోయిందంటున్నారు. అసలు చెరువుల విస్తీరణం, ఎఫ్‌టీఎల్ పరిధిపై అధికారులకే స్పష్టత లేకుండా పోయిందన్న విమర్శలు లేకపోలేదు. ఖానాపూర్ చెరువు 114 ఎకరాల విస్తీరణం ఉందని అధికారులు చెబుతున్నా.. స్థానికులు మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన హైమద్‌బాబు హయాంలోనే అధికారులు ఖానాపూర్ చెరువును సర్వే చేపట్టి మార్కింగ్ చేశారు. అప్పట్లోనే ఎఫ్‌టీఎల్ పరిధి, చెరువు హద్దులను గుర్తించారు. కానీ ప్రస్తుతం అధికారులు చేపడుతున్న సర్వే దానికి భిన్నంగా ఉందంటున్నారు. గతంలో మార్కింగ్ చేసిన దానికంటే వంద మీటర్లు అధికంగా చూపడంతో కాలనీవాసులు అయోమయానికి గురవుతున్నారు. ఎఫ్‌టీఎల్ బఫర్‌జోన్ పరిధిని పరిగణనలోకి తీసుకుంటే కాలనీ మొత్తం నేలమట్టమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా గతంలో చేసిన మార్కింగ్ ప్రకారమే అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక కాలనీవాసులు కోరుతున్నారు.

కేసులతో భయభ్రాంతులు

చెరువులో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై అధికారులు చర్యలు చేపట్టడంతో ఖానాపూర్ చెరువు పరిసర ప్రాంతాల్లోని ఖానాపూర్, కోలిపుర, బొక్కలగూడ, బ్రహ్మణవాడ కాలనీవాసుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికే బాధిత కాలనీవాసులు ఆగ్రహంతో మాట్లాడిన మాటలు సోషల్‌మీడియాలో వైరలల్ అవుతున్నాయి. దీనిని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం కొంత కఠినంగా వ్యవహరిస్తోంది. గత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దూషించడన్న కారణంగా ఖానాపూర్ కాలనీకి చెందిన గంగన్న అనే వృద్ధుడిపై పోలీసులు కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో కాలనీవాసులు మరింత భయాందోళనకు గురవుతున్నారు. ఉన్న గూడు ను కూల్చివేస్తే బతకడం ఎలా? అని ఆవేదనతో మాట్లాడిన కాలనీవాసులపై అక్రమంగా కేసులు పెట్టడం ఏమిటని? రాజకీయ పార్టీలు తప్పుపడుతున్నాయి. వెంటనే అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఎప్పుడు ఏం జరుగుతోందోనని ప్రస్తుతం కాలనీవాసులు భయంభయంగానే కాలం గడుపుతున్నారు.

ఆందోళనకు సిద్ధమవుతున్న పార్టీలు

ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఆందోళనకు సిద్ధమవుతున్నాయి. ప్రభుత్వమే ప్రత్యామ్నాయం చూపాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ఖానాపూర్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో నివాసం ఉంటున్నవారంతా పేద, మధ్య తరగతి వారేనని, అలాంటి వారిపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించ వద్దంటూ రాజకీయ పార్టీలు సూచిస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఇళ్లలో నివాసముంటున్న వారిని అకస్మాత్తుగా ఎలా వెళగొడతారు? అని పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ప్రజల అభిప్రాయం మేరకే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికే అధికారులతో కలిసి కాలనీలో పర్యటిస్తానని ఎమ్మెల్యే పాయల శంకర్ హామీ ఇవ్వగా.. బాధితులకు అండగా ఉంటానని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. సీపీఎం, సీపీఐ పార్టీలు కూడా పేద ప్రజల పక్షాన నిలిచి ఆందోళన చేసేందుకు సిద్ధమవుతున్నాయి. త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించేందుకు ప్రతిపక్షాలు నిర్ణయించినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా మొత్తానికి ప్రశాంతంగా ఉన్న కాలనీవాసులు సంబంధిత అధికారుల చర్యలతో ఆందోళనకు గురవుతున్నారు.



సంక్షిప్త సమాచారం

9న కాన్షీరామ్ వర్ధంతి

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 30: మాన్యశ్రీ కాన్షీరాం 18వ వర్ధంతి కార్యక్రమాన్ని అక్టోబర్ 9న నిర్వహిస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ రత్నపురం తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలను ఆయన వెల్లడించారు. దీనిలో భాగంగా బీసీ భవన్‌లో కాన్షీరాం వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

'హైడ్రా బాధితులు భయపడొద్దు'

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 30: ఆదిలాబాద్‌లోని ఖానాపూర్ చెరువు పరిసరాల్లో నివాసితులు ఎవరూ బయపడొద్దని, పేద ప్రజలకు ఎంఐఎం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఇటీవల ఖానాపూర్ చెరువు అక్రమాలు గుర్తిస్తూ అధికారులు మార్కింగ్ చేసిన నివాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ నేతలు హైడ్రాపై ద్వంద్వ వైఖరి మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు.

మానవత్వం చాటిన ఎమ్మెల్యే

ఉట్నూర్, సెప్టెంబరు, 30: మండలంలోని ఆందోలి గ్రామ సమీపంలో ఓ యువకుడు బైక్ మీద నుంచి కిందపడి గాయాలతో కొట్టుమిట్టాడుతుండగా ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మానవత్వాన్ని ప్రదర్శించారు. సోమవారం ఉట్నూర్ నుంచి ఇంద్రవెల్లి వెళ్తున్న ఎమ్మెల్యే మార్గమధ్యంలో ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడిని చూసి తన వాహనాన్ని నిలిపివేశారు. ఈ సందర్భంగా వెంటనే అంబులెన్స్‌లో ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో స్థానికులు ఆయన సేవను అభినందించారు.

పశు వైద్యశాల తనిఖీ

తలమడుగు, సెప్టెంబరు 30: మండల కేంద్రంలోని పశువైద్యశాలను జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్య సిబ్బంది సమయ పాలన పాటించి పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అదే విధంగా రైతులు వ్యవసాయంతో పాటు పశు పోషణపై దృష్టి సాధించాలని సూచించారు. జిల్లాలో పశువులన్నింటికీ ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు వేయించడం జరిగిందన్నారు. పశువులకు ఎలాంటి వ్యాధులు సోకిన వెంటనే పశువైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల గోపాలమిత్ర సేవలను సద్వినియోగపరుచుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం రిజిష్టర్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో మండల పశువైద్యాధికారి దౌద్రం రాథోడ్, సిబ్బంది పవన్, రైతులు పాల్గొన్నారు.



తలమడుగు పశువైద్యశాలలో రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ కిషన్

అర్జీలను వెంటనే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ రాజర్షిషా ● కలెక్టరేట్‌లో ప్రజావాణికి వినతుల వెల్లువ ● పాల్గొన్న అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అదనపు కలెక్టర్ శ్యామలదేవికి వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 30: ప్రజావాణిలో వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ మండలాల నుంచి 59 మంది అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. అనంతరం నార్నూర్ మండలంలోని జామడ గ్రామం ఆత్రం మారుతికి వీల్ చైర్ అందించడం జరిగిందన్నారు. అధికారులతో మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తుదారుని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అర్జీలపై సమీక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● పెద్దసంఖ్యలో తరలివచ్చిన అర్జిదారులు

ఆదిలాబాద్ మండలంలోని పొచ్చెర గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని గ్రామస్థులు కోరారు. సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ తమ గ్రామ ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు లేదని వాపోయారు. గ్రామాన్ని విలీనం చేసినట్లైతే జాతీయ ఉపాధి హామీ పథకం సైతం చేజారిపోయి పస్తులతో జీవించే పరిస్థితి వస్తుందని, విలీనం చేయొద్దని గ్రామస్థులు కోరారు. అలాగే, మావల మండల పరిధిలోని సర్వే నెం.170లో గుడిసేలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి పట్టాలతో పాటు సౌకర్యాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే, రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గౌరవ వేతనం ప్రకటించాలని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాంపల్లి వేణుగోపాల్ అదనపు కలెక్టర్ శ్యామల దేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని జర్నలిస్టులు కోరగా.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

గుడిహత్నూర్, సెప్టెంబరు 30: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం మంలకేంద్రంలోని మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థులు ఎస్పీకి ఘనంగా స్వాగతం పలికారు. క్రీడలకు సంబంధించిన జెండాను ఎగురవేసి గాలిలోకి బెలూన్లు పావురాలు ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా యువత, పోలీసుల మధ్య సత్సంసంబంధాలు మెరుగుపరిచేందుకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం పని చేస్తున్నారన్నారు. ప్రతిఒక్కరూ పోలీసులతో మమేకం కావాలని కోరారు. యువత క్రీడల్లో రాణించి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే విధంగా ఎదగాలన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నయువత నైపుణ్యాన్ని క్రీడలపై ఉన్న ఆసక్తిని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ రంగంలో పోటీతత్వాన్ని కలిగి ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ వల్ల మోసపోయిన వారు వెంటనే జాతీయ హెల్ప్‌లైన్ నెంబర్లు 1930, డయల్ 100కు గాని సమాచారం అందించి సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, సీఐలు భీమేష్ రహీం, భాష, ఎస్సైలు సయ్యద్, ఇమ్రాన్, తిరుపతి, నవీన్, శ్రీకాంత్, కళాశాల అధ్యాపకులు, పీఈటీలు క్రీడా కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఐటీడీఏ పీవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆదివాసీ మహిళలు

'కుట్టు మిషన్‌లు ఇప్పించరూ!'

తలమడుగు, సెప్టెంబరు 30: మండలంలోని బరంపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల నర్సాపూర్ ఆదివాసీ కోలం గిరిజన మహిళలు సోమవారం ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా, బోథ్ ఎమ్మెల్యే జాదవ్‌ను కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ కుట్టు మిషన్‌లు, కమ్యూనిటీ హాల్, ఇతర మౌలిక వసతులు కల్పించాలని విన్నవించారు. స్పందించిన ఐటీడీఏ పీవో, బోథ్ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసీ మహిళల కోసం పీటీజీ ద్వారా వంద శాతం సబ్సిడీపై వారికి కుట్టు మిషన్లను అందిస్తామన్నారు. అదే విధంగా కమిటీ హాల్ నిర్మించుకునేందకు కృషి చేస్తామన్నారు. ఇందులో పీటీజీ ఐటీటీ అధికారి మనోహర్, నర్సాపూర్ గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించాలి'

నేరడిగొండ, సెప్టెంబరు 30: జిల్లాస్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలని టీటీడబ్ల్యూఆర్‌జేసీ ప్రిన్స్‌పాల్ స్వప్న అన్నారు. సోమవారం జరిగిన అండర్-15, జిల్లాస్థాయి చెస్ పోటీల్లో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందున పాఠశాల విద్యార్థిని ఆడె చైతన్యను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినపుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అంతేకాకుండా ఈ నెల 29వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన నున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు గంగామని, లత, తపస్వీని, స్వరూప, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

జన్యు మార్పిడి విత్తనాలతో ప్రమాదం

● రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్

మావల, సెప్టెంబరు 30: వ్యవసాయ రంగంలో జన్యు మార్పిడి చేసిన విత్తనాలు ఉపయోగించి పండించే ఆహార పంటల వల్ల ప్రజల మనుగడకే ప్రమాదం వాటిళ్లనుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి అధ్యక్షతన జన్యు మార్పిడి పంటలపై దక్షిణాది రాష్ట్రాలు (తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ) రైతు సంఘం నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కాగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని పలు విషయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా చర్చలో జన్యు మార్పిడి విధానాన్ని ముక్తకంఠంతో వ్యతిరే కించారు.



నిరసన తెలుపుతున్న హిందూ సంఘాల నాయకుల

తిరుపతి లడ్డూ కల్తీ ఘటనపై నిరసన

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 30: తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ ఘటనను ఖండిస్తూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాకేంద్రంలోని శ్రీగోపాలకృష్ణ మఠం వద్ద హిందూ సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రముఖ్ శివకుమార్ మాట్లాడుతూ దేవాదాయ శాఖను రద్దు చేయాలన్నారు. సిట్టింగ్ న్యాయాధికారితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేసి దేవాలయాల వ్యవస్థను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.